# విద్యార్థులకు టై, బెల్టు,బ్యాడ్జి పంపిణీ చేసిన దారమోని గణేష్

**కల్వకుర్తి,ఆగస్టు 12,నవభూమిన్యూస్:-**కల్వకుర్తి నియోజకవర్గం,కల్వకుర్తి మండలంలోని పంజుగుల ప్రాథమికోనత ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు దారమోని గణేష్ మిత్రుడుఆస్ట్రేలియా దేశంలో స్థిరపడిన ముకురాల గ్రామానికి చెందిన కొప్పుల జై వర్ధన్ రెడ్డిఅనే ప్రవాస భారతీయుడుసహకారంతో పంజుగుల గ్రామంలో చదివే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై,బెల్టు,బ్యాడ్జి ఉచితంగాఅందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ధారమోని గణేష్ మాట్లాడుతూ గ్రామాలలో విద్యార్థులకు తనకు తోచిన సహకారాన్ని గత కొద్ది సంవత్సరాలుగా చేస్తున్నానని ఇప్పటికీ దాతల సహాయంతో సుమారు 6 లక్షలకు పైగా ఖర్చుతో పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు తన వంతుగా కృషి చేశానని ప్రభుత్వ పాఠశాలలు బలంగా ఉంటేనే విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత విద్యను అభ్యసించి పల్లెల నుండి గ్రామాల నుండి ఉన్నత శిఖరాలకు ఎదిగి మంచి ఉద్యోగాలు సాధిస్తారని ఆశాభావంతోనే పంజుగుల్ గ్రామంలో విద్యార్థులకు ఎప్పటికప్పుడు నూతన వరవడితో విద్య అందించే విధంగా సహకరిస్తుంటారనిపాఠశాల విద్యార్థులకు టై,బెల్టు,బాడ్జిని అందించడం కొరకు సహకరించిన కొప్పుల జై వర్ధన్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు గ్రామ ప్రజల తరఫున,విద్యార్థిని తల్లిదండ్రుల తరఫున దారమోని గణేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య గౌడ్,గ్రామపంచాయతీ కార్యదర్శి గుత్తి కృష్ణ,పాఠశాల ఉపాధ్యాయ బృందం రామేశ్వరయ్య,ఆంజనేయులు,శివకుమార్,వైదూర్య,మురళి, గ్రామ యువకులు బాలరాజు,శ్యామ్ తదితరులుపాల్గొన్నారు.



# గ్రంథాలయాలు మానవాభివృద్ధికి మార్గదర్శకాల

### ప్రభుత్వ కెఎన్ఎం డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ భీమార్జునరెడ్డి



**మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 12:-**గ్రంథాలయాలు సమాజాభివృద్ధికి, మనిషి సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని, జ్ఞానానికి, అభివృద్ధికి అవి మార్గదర్శకాలని, కనుక ప్రతి ఒక్కరూ గ్రంథాలయాన్ని వినియోగించుకొని తమ జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని కెఎన్ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు శ్రీ మల్లిరెడ్డి భీమార్జునరెడ్డి పిలుపునిచ్చారు. డాక్టర్ ఎస్ఆర్.రంగనాథన్ జయంతి సందర్భంగా కళాశాలలో గ్రంథ పాలకులు శ్రీ పి.నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహింపబడిన జాతీయ గ్రంథాలయ దినోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నిత్యం గ్రంథాలయాన్ని దర్శించడం వలన వారు భావి జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని అన్నారు. ప్రపంచంలోని ప్రతి మార్పుకు, జరిగిన ప్రతి ఉద్యమానికి గ్రంథాలయాలు ఊపిరి పోసి, ముందుకు తీసుకెళ్ళి, సామాజిక పరిణామాలకు కారణమయ్యాయన్నారు.

గ్రంథ పాలకులు పి.నాగరాజు మాట్లాడుతూ రంగనాథన్ గ్రంథాలయ అభివృద్ధికి చేసిన కృషి ఎనలేనిదని, వారు సూచించిన పద్ధతులను ఇప్పటికీ భారతదేశంలో అనేక గ్రంథాలయాలు పాటిస్తున్నాయని, విద్యార్థులు పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత పొంది, ఉద్యోగ సాధనలో గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు ఆలగడపలో ఉచిత పశు వైద్యశిబిరం

### డాక్టర్ రమాదేవి



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 12:-** మిర్యాలగూడ మండలం ఆలగడప పశు వైద్యాశాల ఆధ్వర్యంలో గ్రామంలో ఈ నెల 13న ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు ఆలగడప పశు వైద్యాధికారి డాక్టర్ నాయిని దుర్గారమాదేవి తెలిపారు. మంగళవారం విలేఖరులతో మాట్లాడుతూ పశు వైద్యులు అన్ని రకాల పశువులకు నట్టల మందు వేస్తామని తెలిపారు. అదేవిధంగా గర్భ సంబంధించిన వ్యాధుల పరీక్షలు, చూలు పరీక్షలు నిర్వహించి మందులు ఇస్తామన్నారు. అదేవిధంగా కృత్రిమ గర్భ ఉత్పత్తి ప్రక్రియ చేపట్టనున్నట్టు ఆమె తెలిపారు. వ్యవసాయ, పాడి రైతులు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# తాగునీటి సమస్యను పరిష్కరించండి

### కుదురుపల్లి గ్రామస్తులు



**మహదేవపూర్, ఆగస్ట్ 12, నవభూమి:** మండలంలోని కుదురుపల్లి గ్రామంలోని పాత గూడెం లో గత ఆరు సంవత్సరాలుగా తాగునీటి సమస్య ఉందని గ్రామస్తులు తెలిపారు. ఇన్ని సంవత్సరాలుగా తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నామని చాలాసార్లు అధికారులకు చెప్పినా కూడా తాత్కాలిక పరిష్కారం చూపిస్తున్నారు కానీ శాశ్వత పరిష్కారం చూపలేదని వాపోయారు. ఈ తాగునీటి సమస్య వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అదేవిధంగా వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు స్పందించి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని కుదురుపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శికి వినతి పత్రం సమర్పించారు.

# ఓపెన్ స్కూల్ గోడపత్రిక ఆవిష్కరణ

**మహదేవపూర్, ఆగస్ట్ 12, నవభూమి**: ఓపెన్ స్కూల్ ఎస్సెస్సి మరియు ఇంటర్ ప్రవేశాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మండలంలో ఉల్లాస్, సార్వత్రిక విద్య మరియు వంద శాతం అక్షరాస్యత సాధించుటకు ఏర్పాటు చేసిన ట్రైనింగ్ లో మహాదేవపూర్ మండలం లోని హెడ్ మాస్టర్స్ మరియు వివిధ గ్రామాల మహిళా పొదుపు సంఘాల వివోఏలకు ఒక రోజు శిక్షణ నిర్వహించారు. ఇందులో సహాయ కో ఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మధ్యలో బడి మనివేసిన గృహిణులు, ఇతర మహిళలకు ఇది ఓ గొప్ప వరమని, ఓపెన్ స్కూల్ అడ్మిషన్స్ గురించి వివరిస్తూ పోస్టర్ ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో బాలుర పాఠశాల అసిస్టెంట్ కోఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి, ఎంఈఓ ప్రకాష్ బాబు, వివోఏలు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు చివరి తేది 18/08/2025 వరకు ఉంది అని తెలిపారు. వివరాలకు 7569975383 కు ఫోన్ లో కాని మహాదేవపూర్ బాయ్స్ పాఠశాలలో ప్రత్యక్షంగా సంప్రదించవచ్చని ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి తెలియజేశారు.



# మెదక్‌లో ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ వేడుకలు



**మెదక్ ప్రతినిధి నవభూమి:**అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మెదక్ జిల్లా కేంద్రంలోనీ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఘనంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర బాలికల కన్వీనర్ విజేత ,మెదక్ జిల్లా కార్యదర్శి దినకర్ లు ఘనంగానిర్వహించారు. మంగళవారం మెదక్ జిల్లా కేంద్రం లో ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ వేడుకలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర బాలికల కన్వీనర్ విజేత ముఖ్యఅతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్ )భారతదేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘమని, స్వాతంత్రం రాక పూర్వమే 1936 ఆగస్టు 12న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని, లక్నో నగరంలోని బెనారస్ యూనివర్సిటీలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య పురుడోసుకున్నదాని గుర్తు చేశారు.కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం ఏదైనా ఉన్నదంటే అది ఒక్క ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘమే అని, నాటి నుంచి నేటి వరకు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ పాఠశాలలలో కళాశాలలలో మౌలిక సదుపాయాల కల్పించాలని, పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ,ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని, మెస్ ,కాస్మోటిక్ చార్జీలను ధరలకు అనుగుణంగా పెంచాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని, విద్యాశాఖ మంత్రిని వెంటనే కేటాయించాలని, గురుకుల విద్యార్థులకు సొంత భవనాలను కేటాయించాలని అనేక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు, ఉద్యమాలు చేస్తున్న ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్ అనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆశ రాజు ఉపధాక్షులు పాపియ్య, కౌశిక్, సూరజ్, అర్సప్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణలో భాగంగానే కార్డెన్ సర్చ్

- అనుమానిత వ్యక్తుల కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించండి
- మెదక్ డియస్పి ప్రసన్న కుమార్
- సరియైన పత్రాలు లేని 134బైకులు,13 ఆటోలు, 2 కార్లు, 1 ట్రాల్లి ఆటో సీజ్







**మెదక్ ప్రతినిధి నవభూమి:** ముందస్తు నేర నియంత్రణ చర్యల్లో భాగంగానే కార్డెన్ సర్చ్ నిర్వహించినట్లు మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ పేర్కొన్నారు. మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలోని 12వ వార్డు లోని పిల్లికొట్టల్ ,డబుల్ బెడ్ రూం లలోమెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ఆదేశాల మేరకు తెల్లవారు జామున మెదక్ డీఎస్పీ గారి ఆధ్వర్యంలో ఇద్దరు సీఐలు 8 యస్.ఐలు 97 సిబ్బందితో మొత్తం కలిపి 108 మంది పోలీస్ సిబ్బందితో దాదాపు 500 డబల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో సోదాలు నిర్వహించగా సరియైన పత్రాలు లేని మొత్తం 150వాహనాలు పట్టుబడగా, వీటిలో 134 ద్విచక్ర వాహనాలు,13 త్రీ చక్ర వాహనాలు,2 కార్లు, 1 ట్రాల్లి వెహికల్ ను సీజ్ చేశారు.ఈ సందర్భంగా డియస్పి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ముఖ్యంగా ముందస్తు నేర నియంత్రణ చర్యల్లో భాగంగా కమ్యూనిటి కాంటాక్టు లాంటి కార్యక్రమాలు నిర్వహించడం ,ఇళ్లలో కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. కాలనీల్లో,ఇంటి ప్రదేశాల్లో అనుమాని తంగా ఎవరైనా కనబడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లోసమాచారం ఇవ్వాలని కోరారు. కొత్తగా ఇండ్లకు వచ్చే వారి పూర్తి వివరాలు తెలుసుకున్నాకే ఇవ్వాలని సూచించారు. అదేవిదంగా ఆక్కడ ఉన్న ప్రజలకు సైబర్ క్రైమ్స్ పైన అవగాహనా కార్యక్రమంనిర్వహించడం జరిగింది.డిజిటల్ అరెస్ట్, ఏ పి కె ఫైల్స్ వంటి వాటితో అప్రమత్తతో వ్యవరించాలని ఆశ పడి యువత మోసం పోవద్దు అని అన్నారు.నేర రహిత పట్టణంగా తీర్చి దిద్దడంతోపాటు ప్రజలకు శాంతి భద్రతలు కల్పించాలని గంజాయి తదితరమాదకద్రవాలను నిలువరించడం కోసం కృషి చేస్తు న్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ టౌన్ సీఐ. మహేష్ మరియు ఆర్ఐ రామ కృష్ణ మరియు 8 మంది ఎస్ఐ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అక్షరాస్యత పెంపే లక్ష్యంగా ' ఉల్లాస్'కు శ్రీకారం

- కాటారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ' ఉల్లాస్'పై అవగాహన
- మండల విద్యా శాఖ అధికారి ఇంజంపల్లి శ్రీదేవి



**కాటారం,ఆగస్టు 12 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజున ఉల్లాస్ - ప్రతి ఒక్కరికీ అక్షరాస్యత కార్యక్రమంలో బాగంగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు.ఈ శిక్షణలో ఎమ్మార్పీ లు నరివెద్ది సత్యనారాయణ,బోల్లం సతీష్ ల సమన్వయంతో కోర్స్ డైరెక్టర్ మరియు మండల విద్యా శాఖ అధికారి ఇంజంపల్లి శ్రీదేవి ల పర్యవేక్షణలో పెద్దలకు చదువు ప్రాముఖ్యత, బోధనా పద్ధతులపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏంఈఓ ఇంజనపల్లి శ్రీదేవి మాట్లాడుతూ అక్షరాస్యత జీవన ప్రమాణాన్ని మెరుగు పరిచే తొలి అడుగు అని,ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిలో్జ్ఞనం వ్యాప్తి చెందాలని అన్నారు.ఏంఆర్పీ లు నరివెద్ది సత్యనారాయణ, బోల్లం సతీష్ లు మాట్లాడుతూ గ్రామ స్థాయి చదువు ప్రాచుర్యంతో సమాజ అభివృద్ధి సాధ్య మౌతుంది అని పేర్కొన్నారు. వివిధ కారణాలతో చదువుకోలేకపోయిన,మధ్య లోనే చదువును మానేసిన వారికి విద్యను బోధించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైందని,ఎన్ఈపీ-2020 కి అను గుణంగా పదిహేనేళ్లు పై బడిన వారికి విద్యను అందించడానికి అండర్ స్టాండింగ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ (ఉల్లాస్) స్కీమ్ ను అమలు చేస్తున్నదని అన్నారు.2022-2027 మధ్య అన్ని రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాల్లో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్నదన్నారు.ఏడాదికి కోటి మంది అభ్యాసకులతో ఐదు కోట్ల మంది అక్షరాస్యులను నమోదు చేయాలని భావిస్తున్నదని,ప్రాథమిక విద్య,జీవన నైపుణ్యాలు, వృత్తి నైపుణ్యాలను అందించేలా ప్రణాళికలు రూపొందించిందని,దీంతో పాటు అవగాహనతో చదవడం,రాయడం,అంకెలను గుర్తించడానికి ప్రత్యేక పుస్తకాలను రూపొందించారు అని పేర్కొన్నారు.దీనికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు ఖర్చు చేయనున్నాయని,అందులో భాగంగానే రాష్ట్రంలోనూ తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్),పట్టణ పేదరిక నిర్మూలన మిషన్ (మెప్మా) సహకారంతో 'ఉల్లాస్'ను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి పాఠ్య పుస్తకాలు,ప్రాక్టీస్ మెటీరియల్ పంపిణీ చేశారు.ఈ శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులు సమ్మయ్య,శ్రీనివాస్,గోపి నాయక్,దేవు నాయక్, రమేష్ నాయక్,వివోలు ఐకేపీ,ఏపీఎం టి.రవీందర్, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టిక ఆహారం తీసుకోవాలి

- మేడిపల్లి,దామెరకుంట గ్రామాల్లో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాలు
- కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.మౌనిక



**కాటారం,ఆగస్టు 12 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల మేడిపల్లి గ్రామంలో గల ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలో,అలాగే దామరకుంట గ్రామాలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఇన్చార్జి అధికారి డాక్టర్.శ్రీదేవి,జిల్లా మలేరియా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్.ఉమాదేవి ల ఆదేశాల మేరకు కాటారం వైద్యాధికారి డాక్టర్ ఎం.మౌనిక ఆధ్వర్యం లో జిల్లా ఎపడమిక్ టీం సభ్యులు ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాలు ఏర్పాటు చేసారు.ఈ వైద్య శిబిరం లో పిల్లలకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఉచిత మందులు పంపిణీ చేశారు.బాలికలకు పర్సనల్ హైజిన్,వ్యక్తిగత పరిశుభ్రత,హ్యాండ్ వాషింగ్,సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.ఆరోగ్యంగా ఉండాలంటే మంచి పౌష్టిక ఆహారాన్ని భుజించాలని,క్రీడలు కూడా మంచి ఆరోగ్యాన్ని కలుగ జేస్తాయని తెలిపారు.పిల్లలకు శుభ్రమైన త్రాగే నీటిని అందించాలని,వండిన ఆహార పదార్థాలపై ఎప్పటికీ మూతలు పెట్టి ఉంచాలని,ఈ వర్షాకాలంలో విద్యార్థులు తినేందుకు వేడి పదార్థాలు ఇవ్వాలని,పిల్లలకు రోజు ఉదయం యోగ మెడిటేషన్ ఆటలు తప్పకుండా ప్రాక్టీస్ చేయించాలని,వంటశాలను ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని,వాష్ రూమ్స్,శానిటేషన్ ఎల్లప్పుడూ శుభ్ర పరుస్తూ ఉండాలి అని,శుభ్రంగా లేనట్లయితే దోమలు ఈగలు వస్తాయని,అవి వ్యాధులను ప్రభావితం చేస్తాయి కాబట్టి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్ర పరుస్తూ ఉండాలి అని అవగాహన కల్పించారు.దామెరకుంట గ్రామంలో వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించి గ్రామంలో డ్రై డే గురించి అవగాహన కల్పించారు.మేడిపల్లి, దామెరకుంట గ్రామాల్లో డ్రై డే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బయ్యారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఏంఎల్ఎచ్పి డాక్టర్.ప్రియాంక,గంగారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఏంఎల్ఎచ్పి డాక్టర్. సుమన్,ఆరోగ్య విస్తరణ అధికారి ఏ.స్వామి,జిల్లా ఎపడమిక్ టీం తలకోటి పరమేశ్వర్,కాపర్తి రాజు,కుమ్మరి రజిత,పి.లక్ష్మి,ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి, మేడిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి రాకేష్, విజయలక్ష్మి,హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ దత్తాత్రేయస్వామి దేవాలయంలో అంగారక చతుర్థి సందర్భంగా గణపతికి ప్రత్యేక పూజలు

### లక్షా 25 వేల దూర్వాలతో సహస్ర నామార్చన





**కాటారం,ఆగస్టు 12 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామంలో గల శ్రీ దత్తాత్రేయస్వామి దేవాలయంలో శ్రావణ మాసం అంగారక చతుర్థి సందర్భంగా గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గణపతికి వివిధ రకాల పూలతో అలంకరణ చేసి,లక్షా 25 వేల దూర్వాలతో సహస్ర నామార్చన,అభిషేకాలు,అర్చనలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన పూజారి రాంభట్ల కృష్ణమోహన్ శర్మ అంగారక చతుర్థి ప్రాధాన్యత గురించి వచ్చిన భక్తులకు క్లుప్తంగా వివరించారు.గణపతికి అత్యంత ప్రియమైన తిథులతో ముఖ్యమైనది చవితి తిథి అని,ఈ చవితి తిథిని రెండు రకాలుగా ఆచరిస్తారని,మొదటది వరద చతుర్థి,రెండవది సంకటహర చతుర్థి అని తెలిపాడు.అమావాస్య తరువాత వచ్చే చతుర్థి వరద చతుర్థి గా ఆచరిస్తారని,పౌర్ణిమ తర్వాత వచ్చే చతుర్థి రోజున సంకటహర చతుర్థి గా ఆచరిస్తారని పేర్కొన్నాడు. ఇందులో వరద చతుర్థి నీ గణపతి వ్రతంగా వినాయక చవితి రోజున ఆచరిస్తారని, సంకటములను తొలగించే సంకటహర చతుర్థి వ్రతం ను మాత్రం ప్రతీ నెల ఆచరిస్తారని తెలియ జేశాడు.ఒక వేళ సంకటహర చతుర్థి మంగళవారం కాని వస్తె దానిని అంగారక చతుర్థి అని అంటారని తెలిపాడు.అలా కలిసి రావడం చాలా విశేషమైన పర్వదినంగా భావిస్తారని,ఈ అంగారక చతుర్థి నాడు సంకటహర చతుర్థి వ్రతం ఆచరించడం వలన జాతకంలో కుజ గ్రహ దోషాలు,కుజ గ్రహం వలన కలుగుతున్న సమస్యలు ఉపశమించ బడతాయి అని పేర్కొన్నాడు.అలాగే చేస్తున్న పనులలో ఆటంకాలు తొలగి పనులు విజయ వంతం అవుతాయని తెలియజేశాడు.అనంతరం వచ్చిన భక్తులకు ఆలయ పూజారి రాంభట్ల కృష్ణమోహన్ శర్మ ఆశీర్వచనం ఇచ్చి,స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశాడు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,మహిళా భక్తులు,భక్తులతో పాటు చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ భక్తాంజనేయ స్వామి వారికి పండ్లతో అలంకరణ



**కాటారం,ఆగస్టు 12 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని కాటారం శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో శ్రావణ మాసం మూడవ మంగళవారం సందర్భంగా భక్తాంజనేయ స్వామి వారికి మరియు శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చనలు, అభిషేకాలు,పంచ అమృత అభిషేకం,వివిధ రకాల పూలతో పూజలు నిర్వహించారు.కాటారం మండల కేంద్రానికి చెందిన బీరెల్లి పావని - అంజయ్య దంపతుల సహాయ సహకారాలతో శ్రీ భక్తాంజనేయ స్వామి వారికి రకరకాల పండ్లతో చూడ ముచ్చటగా అలంకరణ చేశారు.కాటారం లోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో శ్రావణ మాసం సందర్భంగా నెల రోజులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ ప్రధాన పూజారి నిఖిల్ శర్మ ఒక ప్రకటనలో తెలియ జేసారు.శ్రావణ మాసం నెల రోజులు స్వామి వారికి రుద్రాభిషేకం,ఆంజనేయ స్వామికి ఆకు పూజలు, ప్రతి మంగళవారం విశేషమైన అలంకరణలతో పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజాప్రభుత్వ లక్ష్యం

### జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బసుక. శివరాజ్ యాదవ్

**జనగామ నవభూమి ప్రతినిధి:** మహిళలను కోటిశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,బసుక.శివరాజ్ యాదవ్ ఆన్నారు. జిల్లా కేంద్రంలో స్థానిక చాకలి ఐలమ్మ మహిళ సమాఖ్య సముదాయంలోని మండలంలో దివ్య జ్యోతి మండల సమాఖ్య సమావేశంలో ముఖ్య అతిథిగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బసుక శివరాజ్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. జనగామ మండలంలోని ప్రతి గ్రామంలో పల్లెలో ప్రతి ఒక్కరూ మహిళా సంఘంలో చేరి ఈప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో కోటీశ్వరులుగా కావాలని కోరారు.అదేవిధంగా ప్రభుత్వంఆధ్వర్యంలోమహిళకు వడ్డీ లేని రుణాలు, బస్,పెట్రోల్ బంకులు, రైస్ మిల్లులు ,సోలార్ ప్లాంట్లు ఇలామహిళలకు సబ్సిడీ ఇచ్చి మహిళలకు పెద్దన్న పాత్ర పోషిస్తున్నామనరాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నా మన్నారు.ఈకార్యక్రమంలో అడిషనల్ డిఆర్డివో నూరుద్దిన్ ఏపిఎం శంకరయ్య, సీసీ శ్రీనివాస్,వీవోలు,మహిళ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్యామేల్ కంపెనీ విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ



**పాలకుర్తి నవభూమి ఆగస్టు 12** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోగల ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో,,ముఖ్య అతిథిగా పాలకుర్తి ఎంఇఓ పోతుగంటి నర్సయ్య పాల్గొనగా,క్యామెల్ క్యూ సాఫ్ట్వేర్ కంపెనీ అధినేత మహేష్ సౌజన్యంతో విద్యార్థులకు మంగళవారం యూనిఫామ్స్ పంపిణీ చేశారు.ఈ సంధర్భంగా క్యామెల్ క్యూ సాఫ్ట్వేర్ కంపెనీ సీఈఓ మహేష్ మాట్లాడుతూ...అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆహ్వానం మేరకు తన వంతుగా పేద విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ చేశామని,తమ సాఫ్ట్వేర్ కంపెనీ సమాజసేవలో ముందుంటుందని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతాం అని తెలిపారు, కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉపాధ్యాయులు చిదురాల శ్రీనివాస్ మాట్లాడుతూ,, పిల్లలకు దుస్తులు అందించిన క్యామెల్ క్యూ కంపెనీ మరింత అభివృద్ధి చెంది అనేక కార్యక్రమాలు చేయాలని సీఈఓ మహేష్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శి జీడి హరీష్,మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య, జబర్దస్త్ కమెడియన్స్ అప్పారావు,రియాజ్,వీరబాబు, పాఠశాల ఉపాధ్యాయులు ఇమ్మడి అశోక్ తదితరులు, సాఫ్ట్వేర్ కంపెనీ ప్రతినిధులు మరియు ట్రస్ట్ సభ్యులు,పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగుల భద్రత ఐరిస్ టెక్నాలజీ అమలు చేయాలి

**ప్రతిపాదనను తిరస్కరించిన కేంద్రం ప్రభుత్వం**

**నిరాశ వ్యక్తంన్చేసిన వరంగల్ ఎంపీ**

**కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని పునరాలోచించాలి**

**వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య**



**జనగామ నవభూమి ప్రతినిధి:** మానసికవికలాంగుల భద్రత కోసం ఐరిస్ కెమెరా టెక్నాలజీని అమలు చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మంగళ వారం పార్లమెంట్లో ప్రశ్నించారు. వరంగల్ వంటి గ్రామీణ ప్రాంతాల్లో మానసిక వికలాంగుల గుర్తింపు, భద్రత కోసం ఐరిస్ ఆధారిత బయోమెట్రిక్ సిస్టమ్ ప్రయోజ నాలపై, పైలట్ ప్రాజెక్టులు, నిధుల కేటాయింపు అవకాశాలపై ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర ప్రభుత్వాన్ని వివరణ కోరారు.దీనికి సమాధానంగా కేంద్ర సామాజిక న్యాయం సాధికారత శాఖ సహాయమంత్రి బిఎల్ వర్మ ఈటెక్నాలజీ అమలు చేయాలన్న ప్రతిపాదన ప్రస్తుతం మంత్రిత్వ శాఖ పరిశీలనలో లేదనితెలిపారు.ఈసమాధానంపై డాక్టర్ కావ్య తీవ్ర నిరాశను వ్యక్తం చేశారు.ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో ఐరిస్ టెక్నాలజీ వలన మానసిక వికలాంగుల భద్రతలో విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చన్నారు. కేంద్ర ప్రభుత్వం కనీసం పైలట్ ప్రాజెక్టులు కూడా పరిశీలించక పోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. మానసిక వికలాంగుల సంక్షేమం పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగావ్యవహరించవద్దన్నారుకేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునరాలోచించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఎంపీ డాక్టర్ డియం కావ్య ఐరిస్ కెమెరా టెక్నాలజీ పై సమగ్ర ప్రతిపాదనను సమర్పించనున్నట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర అధికారులతో కలిసి ఈ టెక్నాలజీ అమలుకు కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఎంపీ కోరారు.

## అనిశెట్టి రజిత మృతి పట్ల వరంగల్ ఎంపీ కావ్య సంతాపం

**వరంగల్ఎంపి,డాక్టర్.కడియం.కావ్య**



**జనగామ నవభూమి ప్రతినిధి ఆగస్టు(12)** వరంగల్ ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక అధ్యక్షురాలు సాహిత్య రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించిన అనిశెట్టి రజిత హఠాన్మరణం పట్ల వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. రచయిత్రిగా మాత్రమే కాకుండా సాంస్కృతిక ఉద్యమాల పట్ల అంకితభావం సామాజిక సమస్యలపై స్పష్టమైన అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ తెలుగు సాహితీ లోకానికి విశేష సేవలందించిన రజిత మరణం సాహిత్య రంగానికి తీరని లోటని ఎంపీ పేర్కొన్నారు.రజిత రచనల ద్వారా సమాజ సమస్యలను ఆవిష్కరించడంతోపాటు,స్త్రీస్వాభి మానానికి, సమాన హక్కుల సాధనకు బలమైన స్వరం వినిపించారన్నారు. ఆమె ఆకస్మిక మరణం వరంగల్ సాహిత్య వర్గాలకే కాకుండా మొత్తం తెలుగు సాహిత్య కుటుంబానికి పెద్ద నష్టమని తెలిపారు.ఈసంద ర్భంగా,రజిత కుటుంబ సభ్యులకు ఎంపీ డా.కడియం కావ్య ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

## నాణ్యమైన ఆహార పదార్థాలనే స్వీకరించాలి



**జనగామ నవభూమి ప్రతినిధి ఆగస్టు(12)** నాణ్యమైన ఆహార పదార్థాలనే స్వీకరించాలని, తాజా కూరగాయలనే వంటకు వినియోగించు కోవాలని బీసీ సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాదు నుండి వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ జాయింట్ డైరెక్టర్ ఎం చంద్రశేఖర్ జనగామ జిల్లాలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి బి.రవిందర్తో కలసి వసతి గృహాలలను తనీఖీ చేశారు.జిల్లాలోనిమహాత్మజ్యోతిబాపూలే రెసిడెన్షియల్ స్కూల్తో పాటు బీసీ బాలికల వసతి గృహం, బాలుర కళాశాల వసతి గృహం, మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ కళాశాలలోని నిర్వహణ తీరును పరిశీలించారు.ఈసందర్భంగా వసతి గృహాలను సందర్శించి విద్యార్థుల భోజనం కొరకు వినియోగిస్తున్న ఆహార సామాగ్రి నాణ్యతను స్వయంగా పరిశీలించారు.మెనూ ప్రకారంగా భోజనం వండి విద్యార్థులకు పెట్టాలని నిర్వాహకులకు తెలియజేశారు.వసతి గృహాల పరిసరాలను పరిశీలిస్తూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.అనంతరం విద్యార్థినులతో కలసిమాట్లాడారు చక్కగా చదువుకోవాలని క్రమశిక్షణగా మెలగాలని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు.జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ సిబ్బందినిఎల్లవేళలా అప్రమత్తంగా ఉంచాలన్నారు.ఈకార్యక్రమంలో బీసీ సంక్షేమ వసతి శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## భారీ వర్షంతో ప్రజలు సురక్షితంగా ఉండాలి

◆ జాగ్రత్తలు పాటించి అత్యవసరం అయితేనే బయటికి రండి ◆ ఇబ్బందులు ఎదురైతే ఫోన్ చేయండి

◆ క్షేత్ర స్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి ◆ నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు








**జనగామ నవభూమి ప్రతినిధి ఆగస్టు(12)** వచ్చే 3రోజులు వాతావరణశాఖ భారీ వర్షసూచన చేసిన నేపథ్యంలో జిల్లాలోని పలుశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు.వర్షాల నేపథ్యంలోముఖ్యమంత్రివీడియో కాన్ఫరెన్స్ అనంతరంవివిధశాఖల అధికారులతో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్,డీసీపీ రాజమహేంద్ర నాయక్లతో కలిసి కలెక్టర్ గూగుల్ మీటింగ్ ద్వారాగ్రామస్థాయినుండి అన్ని శాఖల అధికారులతో రివ్యూ చేసి పలు ఆదేశాలు జారీ చేసారు ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను అన్ని శాఖల అధికారులు తు చా తప్పకుండ పాటించాలని కలెక్టర్ అన్నారు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతీశాఖ అధికారులు వారి పరిధిలో విధులు బాధ్యతలను సజావుగా నిర్వర్తించాలన్నారు ఎలాంటి నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తప్పవన్నారు కాజ్వేల మీద ఎవ్వరు ప్రయాణం చేయకుండాచూడాలని,చెరువులు తెగే పరిస్థితిఉంటే వెంటనేచర్యలు తీసుకోవాలన్నారు.గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయివరకు అధికారులు హెడ్ క్వార్టర్ మెయింటైన్ చేయాలనీ వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవా లన్నారు.కరెంట్ స్తంభాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రధాన రహదారి వద్ద నీరుఎక్కడ అయిన ఆగిపోతే వెంటనే స్పందించాలన్నారు.శిధీలావస్థ భవనాల్లో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు పునరావాస కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు.అన్ని సంక్షేమ హాస్టల్లో విద్యార్థులపట్ల జాగ్రత్తగా ఉండాలని, బయటకు రాకుండా చూడాలన్నారు.పొంగిపొర్లేవాగుల వద్ద ఎవరు వెళ్లకుండా చూడాలని వర్షాలవల్ల నీరు కలుషితమై దోమలుప్రబలి సీజనల్ వ్యాధులు డెంగ్యూ,చికెన్ గున్యా,మలేరియా, వైరల్ ఫీవర్ లాంటి వ్యాధుల ప్రబల కుండ జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతీ శాఖ అధికారులుపరిధిలోనిసిబ్బందితో వెంటనే సమావేశంతో తగు ఆదేశాలు ఇవ్వాలన్నారు.టామ్ టామ్ వేపించి ప్రజలను అలర్ట్ చేయాలన్నారు.మున్సిపల్ పరిధిలో కూడా కంట్రోల్ రూమ్ని ఏర్పాటుతో ప్రజలకు కంట్రోల్ నెంబర్ని తెలియపరచలన్నారు అత్యవసర పరిస్థితులు ఎదురైన వెంటనే స్పందించేందుకు కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ 24/7 పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు భారీవర్షాల వల్ల వరదలు ఇళ్లకు నష్టం రహదారులు ధ్వంసం చెట్లు కూలిపోవడం వంటి విపత్కర పరిస్థితులు ఎదురైన సందర్భంలో వెంటనే కంట్రోల్ రూమ్కు 9052308621సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి సమస్యలను తక్షణమే తెలియజేయలని అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటా రన్నారు.

## ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలి



**కాటారం,ఆగస్టు 12 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలంలో అక్రమ ఇసుక రవాణా కు అడ్డుకట్ట వేయాలని కాటారం మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి జోడు శ్రీనివాస్ అన్నాడు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మండల కేంద్రంలో మాట్లాడుతూ రోజూ ఒక లారీ దొరికినా కూడా ఇసుక అక్రమ రవాణా కు అడ్డుకట్ట వేయలేక పోతున్నారని,యధేచ్ఛగా ఇసుక రవాణా చేస్తున్నారని,ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే అక్రమ ఇసుక రవాణా కు అడ్డుకట్ట వేయకుంటే బిఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్ర స్థాయిలో ధర్నాలు,రాస్తారోకోలు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.గతంలో ఇసుక లారీ లన్ని బిఆర్ఎస్ నాయకులవే అని,ఇసుకను అంతా అమ్ముకుంటున్నారని,మేము అధికారం లోకి రాగానే రెండు రోజుల లోనే అక్రమ ఇసుక రవాణా ను హైదరాబాద్ కు తరలే ఇసుక లారీ లను ఆపి వేస్తానని చెప్పి,ఇచ్చిన మాటలు అటుకెక్కించి అక్రమ ఇసుక రవాణా కొనసాగిస్తున్నారని దువ్వబట్టారు.మంథని నియోజక వర్గంలో అధిక శాతం ఓట్లు కలిగిన బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీల నాయకుల పేర్లు పెట్టకుండా ప్రతి ఊరిలో,ప్రతి వాడలో,ప్రతి అభివృద్ధి పనుల్లో శ్రీపాద రావు పేరు పెట్టడం బహుజన నాయకులను అవమాన పరచడమే అని అన్నారు.ఎమ్మెల్యేగా, ముఖ్యమంత్రిగా,ప్రధానమంత్రిగా చేసిన శ్రీపాద రావు గురువు అయినటువంటి స్వర్గీయ పీవీ నరసింహ రావు పేరు పెట్టక పోవడం ఆయనను అవమాన పరిచినట్లేనని పేర్కొన్నారు.మండల కేంద్రం లోని గ్రామ పంచాయతీ సమీపాన ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్క్ కు శ్రీపాద రావు పేరు పెట్టడం పట్ల బిఆర్ఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం. చేశారు.కూరగాయల మార్కెట్ కు శంకుస్థాపన చేసి నెలలు గడుస్తున్న తట్టెడు మట్టి కూడా తీయ లేదని,కూరగాయలు అమ్ముకునే వ్యాపారస్తులు కిరాయలు పెట్టుకుని రహదారుల వెంట కూరగాయలు అమ్ముకుంటున్నారని,తక్షణమే కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి జోడు శ్రీనివాస్, నాయకులు జక్కు శ్రావణ్ కుమార్,ఉప్పు సంతోష్, మానం రాజబాపు,దుర్గా రావు తదితరులు పాల్గొన్నారు.

### మిర్యాలగూడ మున్సిపాలిటీలో

## సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 12:-** మిర్యాలగూడ మునిసిపల్ కార్యాలయం సోలార్ విద్యుత్తుతో వెలిగి పోనున్నది, ఇందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ వినియోగంకై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ ఆదేశించడంతో మిర్యాలగూడ మునిసిపల్ కమీషనర్ జి.శ్రీనివాస్ ఈ మేరకు చర్యలు చేపట్టారు. మునిసిపల్ కార్యాలయ భవనం మూడో అంతస్తులో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ఎంత స్థలం అవసరం ఉంటది అనే విషయమై కొలతలు వేశారు. మిర్యాలగూడ మునిసిపల్ కార్యాలయంలో విద్యుత్ ఎంత అవసరం అనేది లెక్కలు వేశారు. ప్రస్తుతం మునిసిపల్ కార్యాలయానికి విద్యుత్ బిల్లు నెలకు 23,000 నుండి రూ. 30,000లు, సంవత్సరానికి రూ. 2:50లక్షలనుండి రూ. 3,00,000ల వరకు వస్తున్నది. మొత్తమ్మీద జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నారు. కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ జి. శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, విద్యుత్ టూ టౌన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ రెడ్డిలు ప్లాంట్ ఏర్పాటు స్థలాన్ని పరిశీలించారు. అదేవిధంగా ప్రధాన రోడ్డు సాగర్ రోడ్డు బట్టర్ ఫ్లై లైట్లకు సౌర విద్యుత్ సరఫరా గురించి పరిశీలించనున్నట్టు కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. మునిసిపాలిటీకి అనుబంధంగా ఉన్న కులసంఘాల భవనాలు, కళభారతి ఆడిటోరియంలకు సోలార్ విద్యుత్తు అందించేందుకు ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపుతామని ఆయన తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ సత్తా చాటాలి

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 12:**పురపాలక కేంద్రంలోనీ స్థానిక కర్నాటి కల్యాణ వేదికలు నిర్వహించిన మండల బిజెపి కార్యశాల సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశాన్ని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత కార్యకర్తలది అని ఆయన అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు బిజెపి పార్టీని గెలుపొందే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మేకల రవీందర్ రెడ్డి, జిల్లా బిజెపి కౌన్సిలర్ మెంబర్ పల్లె కాడి బసవయ్య గౌడ్,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మేకల చొక్కా రెడ్డి , చేనేత సెల్ జిల్లా కన్వీనర్ గంజి బసవలింగం , మండల ఉపాధ్యక్షులు సూర్వి శ్రీనివాస్ గౌడ్ ,బోదాస్ మల్లేష్ , ప్రధాన కార్య దర్శులు ముద్దం హరీష్ ,గంగాదేవి విజయ్, బీజేవైఎం మండల అధ్యక్షులు చంద్రవాస్, నాయకులు బైరు వెంకటేష్, సీత లక్ష్మయ్య బోదాస్ సత్యనారాయణ, బోదాస్ శంకర్ ,గుర్రాల శ్రీకాంత్, గుమ్మి దామోదర్ రెడ్డి బంటు శ్రీశైలం, రమేష్, లింగయ్య , రాకేష్ ,గణేష్, సాయి కిరణ్, వెంకటస్వామి, శ్రీకాంత్, విజయ్ కుమార్, నరసింహ, శ్రీశైలం ,దేవేందర్, అంజయ్య, శ్రీకాంత్ రెడ్డి, లింగస్వామి, శ్రీకాంత్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాటారం సబ్ డివిజన్‌లో వంద పడకల ఆసుపత్రి, మినీ స్టేడియం ఏర్పాటు చేయాలి

**సీపీఎం మండల కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్**

**మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందజేత**



**కాటారం,ఆగస్టు 12 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ లో వంద పడకల ఆసుపత్రి,డిజిటల్ లైబ్రరీ,మినీ స్టేడియం,ఎడ్యుకేషనల్ హాబ్ లను ఏర్పాటు చేయాలని,అదే విధంగా సబ్ డివిజన్ లో జరుగుతున్న అక్రమ మట్టి,ఇసుక తవ్వకాలపై నియంత్రణ చర్యలు తీసుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ కాటారం సబ్ డివిజన్ కేంద్రంలో సహజ వనరులు అయినటు వంటి మట్టి,ఇసుక ను అక్రమంగా దోపిడి చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ప్రజల, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తున్న వారిపై కటిన చర్యలు తీసుకోవాలని,ఇప్పటి వరకు క్రింది స్థాయి నుంచి హ్యూమన్ రైట్స్ కమిషన్ వరకు వినతులు అందజేసిన ఫలితం లేక పోయిందని,ఇప్పటికైనా మంత్రి స్పందించి అక్రమ మట్టి ఇసుక రవాణాకు సహకరిస్తున్న వారిపై సమగ్ర విచారణ జరిపి తక్షణ చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపాడు.అదే విధంగా కాటారం సబ్ డివిజన్ లో వంద పడకల ఆసుపత్రి,డిజిటల్ లైబ్రరీ,మినీ స్టేడియం,సకల సౌకర్యాలు ఉండే విధంగా ఎడ్యుకేషనల్ హాబ్ లను ఏర్పాటు చేయాలని మంత్రి శ్రీధర్ బాబు కు వినతిపత్రం సమర్పించినట్లు ఒక ప్రకటనలో తెలియజేశాడు.

## ఫర్టిలైజర్ విక్రయాలు క్రమబద్ధంగా జరగాలి



**జనగామ నవభూమి ప్రతినిధి:** ఫర్టిలైజర్ విక్రయాలు క్రమద్ధంగా జరగాలని రైతులు ఆధార్ కార్డుతో పాటు పట్టాదారు పాస్ బుక్ జీరాక్స్ కాపీని ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. మంగళ వారం కలెక్టర్ రఘునాథపల్లి మండల కేంద్రంలోని ఎరువుల విక్రయాలను స్వయంగా పరిశీలించేందుకు సంబంధిత వ్యవసాయ శాఖ అధికారిణి అంబికా సోనితో కలిసి ఆగ్రోస్, శ్రీలక్ష్మి షాపులను కలెక్టర్ తనిఖీ చేశారు.ముందుగా ఆయా షాప్ల ముందు ఏర్పాటు చేసిన బోర్డును పరిశీలిస్తూదానిపైఉన్నవివరాలను సదరురిజిస్టర్లోనమోదైనవిక్రయాల వివరాలను సరిపోల్చి చూశారు. ఈ సందర్భంగా వ్యాపారులకు కలెక్టర్ సూచిస్తూ ఎరువుల విక్రయాలలో రైతుల పేరు సెల్ నెంబరు గ్రామ%శీ%, మండలం,సాగు భూమి వివరాలు నమోదు చేయాలన్నారు. అలాగే ఇప్పుటి వరకు జరిపిన విక్రయాలను పరిశీలిస్తూ,ఉన్న స్టాక్ వివరాలను రిజిస్టర్లో చూపించాలన్నారు.రైతులకు యూరియా విక్రయించే ముందు సాగు చేస్తున్న భూమి వివరాలను తప్పనిసరిగా అడిగి తెలుసుకుంటూ అందుకు అనుగుణంగా యూరియా విక్రయాలు జరగాలన్నారు. ఇష్టారీతిన విక్రయాలు జరిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు.అధికారులకు సూచిస్తూ యూరియా సమృద్ధిగా ఉందని రైతులకు తెలియ జెప్పాలన్నారు.కలెక్టర్ వెంట వ్యవసాయ శాఖ ఏఓ,ఏఈఓ. అధికారులు, పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతో క్రీడలపై ఆసక్తి చూపాలి

**జనగామ నవభూమి ప్రతినిధి:** విద్యార్థులు విద్యతో పాటు క్రీడలపై ఆసక్తి చూపాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.మంగళవారం రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్లో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని నిర్వహణ తీరును పరిశీలించేందుకు మండల అధికారులతో కలిసి కలెక్టర్ సందర్శించారు.ముందుగా స్టోర్ రూమ్ను సందర్శించి నిల్వ చేసిన కోడి గ్రుడ్లను, కందిపప్పు వంటి సామగ్రితో పాటు కూరగాయలను పరిశీలించారు.వంట గదిని ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు.అనంతరం తరగతి గదిని సందర్శించి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు.ప్రతిరోజు ఎన్నింటికి నిద్రనుండి లేస్తున్నారని స్పోర్ట్స్ పీరియడ్ ఎప్పుడని ప్రశ్నలు వేశారు.ఈసందర్భంగా విద్యార్థినులుప్రతిరోజుసాయంత్రం 4.30గంటల నుండి 6.30 వరకు ఖోఖో కబడ్డీ వాలీబాల్ ,క్రికెట్ క్రీడల్లో పాల్గొంటున్నామన్నారు.విద్యతో పాటు క్రీడల్లో పాల్గొనడం మానసిక ఉల్లాసం కలుగు తుందని,తద్వారా ఆలోచన శక్తి పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు.భోజన వసతిని అడిగి తెలుసు కున్నారు.ఫుడ్ కమిటీ పర్యవేక్షిస్తున్నారా? బియ్యం బాగున్నాయా?, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా?, ప్రశ్నలు వేయగాభోజనంబాగుంటున్నదని స్వచ్ఛమైన త్రాగునీరు ఫిల్టర్ ద్వారా అందుతున్నదని చెప్పడంతో, చేతులు పరిశుభ్రంగా కడుక్కొని భోజనం చేయాలని కలెక్టర్ తెలియజెప్పారు. కలెక్టర్ వెంట రఘునాథపల్లి తహసీల్దార్ ఫణికిశోర్ కెజిబివి.స్పెషల్ ఆఫీసర్ ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
7 హైదరాబాద్
బుధవారం
13 ఆగస్టు,2025

## మృతుని కుటుంబానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు హనుమంతు గౌడ్ ఆర్థిక సహాయం అందజేత

**రామగిరి, ఆగస్టు 12 నవభూమి న్యూస్:** కల్వచర్ల గ్రామానికి సీనియర్ బీజేపీ నాయకుడు బత్తిని నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో చనిపోవడంతో వారి కుటుంబాన్ని భార్య స్వరూప, కుమారుడు రజనీకాంత్ ను మంగళవారం పరామర్శించి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు హనుమంతు గౌడ్ అనంతరం మాజీ ఎంపీటీసీ ఫోరం జిల్లా అధ్యక్షులు మొల్మురి శ్రీనివాస్ వారి కుటుంబ ఆర్థిక పరిస్థితినీ వివరించగా వెంటనే స్పందించిన మెరుగు హనుమంతు రు.10,000/- ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అనంతరం బీజేపీ కార్యకర్తల పార్టీ అని, వారి శ్రేయస్సు కు ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందని తెలిపారు, కల్వచర్ల గ్రామంలో బిజెపి నాయకుడు బత్తిని నరసయ్యను కోల్పోవడం చాలా బాధాకరం వారి ఆత్మ శాంతికి చేకూరాలని, ఆ భగవంతుడు కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యావంతుల వేదిక చైర్మన్ కదరి కళాధర్ రెడ్డి మరియు బీజేపీ నాయకులు దొంతుల సురేష్, గుండా శంకరయ్య, తాళ్లపల్లి కృష్ణ గౌడ్, విశ్వ హిందూ పరిషత్ నాయకులు సురేంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం







**కాటారం,ఆగస్టు 12 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహెూత్సవాన్ని సోమవారం రోజున సాయంత్రం వైభవంగా నిర్వహించారు. కాటారం మండల కేంద్రంలోని అయ్యప్ప ఫంక్షన్ హాల్ లో మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహెూత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును మార్కెట్ కమిటీ పాలకవర్గం గజమాలతో సన్మానించారు. అనంతరం ఓపెన్ టాప్ జీబ్ లో అయ్యప్ప ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీగా వెళ్ళారు. మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్,జిల్లా పలు శాఖల అధికారులు,ప్రజా ప్రతి నిధుల సమక్షంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా పంతకాని తిరుమల సమ్మయ్య, వైస్ చైర్మన్ గా చినాల బ్రహ్మారెడ్డి,డైరెక్టర్ లుగా రామగుండం శ్రీనివాస్,మహేష్ తిరుపతి రావు, పిలమర్రి రమేష్,ఎండీ ఈర్షాద్,ముల్కల శ్రీనివాస్ రెడ్డి,గోమాస సడువలి,పోత రామకృష్ణ,దాసరి సంతోష్,జాతోత్ రాజారాం నాయక్,పాగే రాజయ్య,ట్రేడర్ల నుండి నడిపల్లి భారతి,ముక్క శ్రీనివాస్,పీఏసిఎస్ చైర్మన్ తోటపల్లి ప్రశాంత్, మహాదేవపూర్ ఏడీఏ శ్రీపాల్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మార్కెట్ కమిటీ కార్యవర్గ నియామకం పూర్తిగా నిబంధనలకు లోబడి అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరిగేలా చేపట్టాలని అన్నారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్, కార్యవర్గ సభ్యులకు మంత్రి శ్రీధర్ బాబు శుభాకాంక్షలు తెలియజేసారు.

## 3 జిల్లాల డీఆర్డీఏ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే



**పాలకుర్తి నవభూమి ఆగస్టు 12:**జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి విస్తృత స్థాయి సమీక్షా సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మహబూబాబాద్, జనగామ, వరంగల్ జిల్లాల డీఆర్డీఓ అధికారులు, ప్రతినిధులు, నియోజకవర్గానికి చెందిన ఏపీఎంలు పాల్గొన్నారు. సమావేశంలో నియోజకవర్గంలోని అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు స్థితి, ప్రాజెక్టుల పురోగతి, మౌలిక సదుపాయాల మెరుగుదలపై విపులంగా చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో వినియోగం వంటి అంశాలపై అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఏపీఎం లతో చర్చిస్తూ, మండలాల వారీగా జరుగుతున్న పనుల పురోగతి, సమస్యలు, అవరోధాలపై పూర్తి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని మాట్లాడుతూ... ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని,ప్రతి ప్రాజెక్ట్, ప్రతి పథకం సమయానికి పూర్తవ్వాలని,ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించడం మనందరి బాధ్యతని స్పష్టం చేశారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**జనగామ నవభూమి ప్రతినిధిఆగస్టు(12)** భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు స్వీయ రక్షణ పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని ముంపు ప్రాంతాల్లో ఉండే ప్రజలు వెంటనే దగ్గరలోని సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యతెలిపారు. గతకొన్ని రోజులుగా వరంగల్, హన్మకొండ, జయశంకర్ భూపాపల్లి జిల్లాలలో భారీవర్షాలు కురుస్తున్నందున ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. రానున్న రెండు మూడు రోజుల్లో భారీ వర్షాలు ఉన్నాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మరింత అప్రమత్తంగా ఉండాలని ఎంపీ సూచించారు. ప్రధానంగా వర్షం సమయంలో చెట్లకింద, పాడైన భవనాలు కింద, శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదన్నారు. అలాగే వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు కరెంటు వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని కరెంటు స్థంభాలు,ట్రాన్సాఫార్మర్స్,ముట్టుకోరాదనికోరారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలు,నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్ళరాదన్నారు. నది,నీటి వాగుల్లోకి చేపల వేటకు వెళ్లవద్దని హెచ్చరించారు. ప్రజలు అత్యవసర సమయాల్లో మాత్రమే బయటకు వెళ్లాలని సూచించారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్రూమ్ నంబర్లకు లేదాస్థానిక అధికారులకు సమాచారం అందించవలసిందిగా ఎంపీ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ విభాగాలు, రక్షణ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కూడా వరంగల్ ఎంపి డాక్టర్ కడియం.కావ్య సూచించారు.

### సాగర్ ఎడమ కాల్వ ఎత్తిపోతల సాగు పథకాల

# చివరి భూములకు నీరు అందించాలి

◆ పథకాలకు ప్రత్యేక విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలి ◆ పథకాల రైతు సంఘం అధ్యక్షుడు శశిధర్ రెడ్డి



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 12:-** నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు పరిధిలోని ఎత్తిపోతల సాగు పథకాల చివరి భూములకు సాగు నీరు అందించాలని తెలంగాణ ఎత్తిపోతల పథకాల రైతుల సంఘం అధ్యక్షులు పాదూరి శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మిర్యాలగూడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయ బావుల మోటర్లు కు కలిపి ఒక్కటే లైన్లు ఉండటం వలన వ్యవసాయ బావులకు మాదిరిగానే, పథకాలకు 9 గంటలు విద్యుత్ అందించేవారు. దీంతో చివరి ఆయకట్టుకు నీరు అందకుండా పంట పొలాలు బిడ్లుగా ఉండేవన్నారు. సిపిఎం, రైతు సంఘాల ఆధ్వర్యంలో చివరి భూములకు నిరందించే కొరకై అనేక పోరాటాలు చేసి అప్పటి ప్రభుత్వాన్ని ఒప్పించి ఎన్ఎస్పీ శాఖ నిధుల ద్వారా సబ్ స్టేషన్ల నుండి నేరుగా ప్రతి పథకానికి విద్యుత్ లైన్లు ఏర్పాటు చేశారన్నారు. అప్పటి నుండి కొంత కాలం వరకు చివరి భూములకు నీరు అందించారు. కానీ 2022- 23 లో సాగర్ ప్రాజెక్టులో నీరు లేనప్పుడు పథకాలు ఖాళీగా ఉన్నప్పుడు దాని సాకుతో వ్యవసాయానికి మంజురైనా ట్రాన్స్ ఫార్మర్లకు అదనంగా విద్యుత్తు లైను వేయకుండా లిఫ్టుల పైనే లైన్లు వేసి విద్యుత్ అధికారులు చేతులు దులుపుకున్నారన్నారు. దీనిపై పథకాల రైతాంగం అభ్యంతరం తెలిపినప్పటికీ ఆ శాఖ లైన్లు, మా ఇష్టం మాకు తెలుసులే మీకు కావలసింది కరెంటే గదా అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని ఆరోపించారు. అలాగే వారి నిర్లక్ష్యం వలన లిఫ్టు రైతులకు నిరంతరం కరెంటు అందించే అవకాశం లేకుండా పోయిందని విమర్శించారు. దీంతో చివరి ఆయకట్టుకు సాగు నీరు అందక చివరి భూముల బిడ్లుగా మరే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వీడి వెంటనే పథకాలకు ఉన్న వ్యవసాయ విద్యుత్ కలెక్షన్లు నైనా తొలగించాలని, లేకపోతే పథకాలకు ప్రత్యేక లైన్లు వేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై అధికారులు స్పందించి పథకాలకు ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేసి నిరంతరం కరెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని లిఫ్టు రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకులు కందుకూరి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పిలుట్ల సైదులు, భాషా పాల్గొన్నారు.

## పాలకీడు ఎంపీపీ ఎస్ పాఠశాల విద్యార్థులకు టై, బెల్టు, ఐడి కార్డ్ పంపిణి



**నేరేడుచర్ల ఆగస్టు12 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా పాలకీడు మండల కేంద్రంలో ఎంపీ,పీఎస్ పాఠశాల విద్యార్థులకు మాజీ సర్పంచి బైరెడ్డి నాగలక్ష్మి జితేందర్ రెడ్డి, స్కూల్ పిల్లలకు ఐడి కార్డ్, టై బెల్టు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అతను మాట్లాడుతూ ప్రైమరీ స్కూల్ పిల్లలకు హై స్కూల్ పిల్లలకు కార్పొరేట్ స్కూల్ కు దీటుగా గవర్నమెంట్ స్కూల్లో కూడా విద్య బోధిస్తున్నందుకు నాకు ఎంతో ఆనందంగా ఉంది. చదువు విషయంలో పిల్లలకి ఎప్పుడు నా వంతు సహకారం ఉంటుందని తెలియజేశారు. ఇదే కాకుండా పిల్లలకి ఏ విధమైనటువంటి సహకారమైన చేయటానికి నేను ముందుంటాను అని హామీ ఇచ్చారు. ముందు ముందు రోజులలో స్కూల్లో పిల్లలు ఎక్కువ మంది వచ్చే విధంగా చూడాలని ఎంఈఓ కితెలియపరిచారు. ఇట్టి కార్యక్రమంలోఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయులు బాబు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు, అటెండర్స్ పేపర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మంగళ గౌరీ వ్రతం



**నేరేడుచర్ల ఆగస్టు12 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీ లో శ్రీ కోదండ రామాలయంలో మంగళవారం శ్రావణమాసం సందర్భంగా అత్యంత భక్తిశ్రద్ధలతో మంగళ గౌరీ వ్రతాన్ని జరుపుకున్నారు. ఆలయ పూజారి బృందావనం తేజ ఆధ్వర్యంలో మొదట ఆంజనేయ స్వామి కి ప్రత్యేక అభిషేకాలు చేసి అనంతరం ఆలయమండపంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి వేదమంత్రాలతో సాంప్రదాయ సిద్ధంగా మంగళ గౌరీ వ్రతాన్ని నిర్వహించారు. ప్రముఖ వ్యాపారవేత్త రాచకొండ విజయ్ సహకారంతో ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు కావలసిన ఏర్పాట్లను పరివేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, పులిజాల వెంకటరమణారావు,ఉప్పల కృపాకర్, మా శెట్టి సైదయ్య, రాచకొండ శ్రీనివాసరావు, కందిబండ శ్రీనివాసరావు, గెల్లీ లక్ష్మీనారాయణ, చింతకుంట్ల శ్రీనివాస రావు, పొనుగోటి జంగారావు,కొణతం విజయలక్ష్మి, పొనుగోటిశోభ, తాటికొండ పూలమ్మ, పార్వతి, కందిబండ శోభ, గెల్లి చంద్రకళ, మౌనిక చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి పాల్గొన్నారు

## జాతీయ గ్రంథాలయ దినోత్సవం

**నేరేడుచర్ల ఆగస్టు12 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీ లో జాతీయ గ్రంథాలయ దినోత్సవం సందర్భంగా పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు పాఠశాల గ్రంథాలయమును మామిడి తోరణాలు రంగు కాగితాలతో అలంకరించి కొత్త పుస్తకాలను ప్రదర్శిస్తూ విద్యార్థులను గ్రంథాలయ పుస్తకపఠన ప్రాధాన్యతపట్ల అవగాహన కల్పించారు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ విద్యార్థుల విజ్ఞాన సముపార్జనలో పాఠశాల గ్రంథాలయానిది ప్రత్యేకస్థానం అని విద్యార్థులు పాఠశాల గ్రంథాలయాన్ని సద్వినియోగపరచుకొని విజ్ఞాన సమర్ధనలో ముందుండాలని కోరుతూ, ప్రస్తుతం సమాజంలో పఠనాసక్తి ప్రశ్నార్ధకంగా మారిందని వ్యక్తి మానసిక వికాసానికి ఇది మంచిది కాదని, గ్రంథాలయాలకు పూర్వ వైభవం కల్పించి పఠనాభిరుచి పెంపొందించే కార్యక్రమాలు జరగాలని కోరారు కార్యక్రమంలో భాషోపాధ్యాయులు టి రామ్మూర్తి బికోజి బాలు రషీద్ నరసింహారావు అఫ్రూన్ ఎన్ వి పి వీరబాబు శౌరి జానకిరాములు వెంకటేశ్వరరావు వెంకట్రెడ్డి అన్నపూర్ణ ఏం సైదులు మాధవి భానుమతి జానయ్య శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాసరావు నగేష్ సరస్వతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు



## స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్




**నేరేడుచర్ల ఆగస్టు12 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీ లో స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. మంగళవారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో స్పందన జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ 90ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ..చదువుతూ పోరాడు- చదువుకై పోరాడు అని భారత దేశంలో విద్యార్థుల కొరకు ఏర్పాటు చేయబడ్డ తొలి సంఘం ఏఐఎస్ఎఫ్ అని...అది విద్యార్థి ఉద్యమ పోలికేక అని స్వాతంత్ర ఉద్యమంలో ఆ తరువాత అనేక ప్రజా ఉద్యమాలలో కార్యకర్తలు ఆత్మబలిదానం చేశారని విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని నినదించి విశాఖ ఉక్కు సాధనలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు ఆత్మబలిదానం వల్లనే సాధించబడ్డదని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రైవేటు కళాశాలను ప్రభుత్వం తమ ఆధీనంలోకి తెచ్చుకొని ఆయా కాలేజీల్లో పనిచేస్తున్న సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఇప్పటిదాకా రాష్ట్ర ప్రభుత్వం బకాయివున్న నాలుగు వేల కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు కొమ్రరాజు వెంకట్ మాట్లాడుతూ.... నేటి తరం విద్యార్థులు, నాటి పోరాట యోధుల వారసులని ఇటీవల కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టినందుకు ప్రయత్నం చేస్తున్నదని విద్యను కాషాయీకరణ చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలను సహించబోమని ఆయన అన్నారు కార్యక్రమంలో ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్, దళిత నాయకుడు యేసుమళ్ళ సతీష్, తులసి అభ్యాస్ సాయి రఘు సందీప్ , యశ్విత రూప మైథిలి తేజశ్రీ పాల్గొన్నారు

## నేరేడుచర్ల- మిర్యాలగూడ ఆర్టీసీ టికెట్ల ధరలు పునః సమీక్షించాలి

**నేరేడుచర్ల ఆగస్టు12 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీ లో నేరేడుచర్ల- మిర్యాలగూడకు కేవలం 15 కిలోమీటర్ల దూరం కి వసూలు చేస్తున్న టికెట్ ధరలను పునః పరిశీలించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మిర్యాలగూడ డిపో మేనేజర్ కు మరియుఆర్టీసీ ఎండీ సజ్జనార్ కు విజ్ఞప్తి చేశారు. మంగళవారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో పట్టణ ప్రజా సంఘాలకు చెందిన నాయకులతో కలిసి ఆర్టిసి బస్సు ముందునిలబడి నిరసన తెలియజేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నేరేడుచర్ల నుంచి మిర్యాలగూడకు 15 కిలోమీటర్ల దూరంకి పల్లె వెలుగు బస్సు చార్జీ 50 రూపాయలుగా, ఎక్స్ప్రెస్ చార్జీ 60 రూపాయలుగా డీలక్స్ చార్జీ 70 రూపాయలుగా లగ్జరీ బస్సు చార్జి 95 రూపాయలుగా వసూలు చేస్తున్నారని అదే నేరేడుచర్ల నుంచి కోదాడకు 35 కిలోమీటర్ల దూరంకి కేవలం 40 రూపాయలు చార్జి మాత్రమే వసూలు చేస్తున్నారని ఇది ఎక్కడ విడ్డూరమని ఆయన ప్రశ్నించారు. తక్షణమే ఆర్టీసీ ఎండి సజ్జనార్ జోక్యం చేసుకొని టిక్కెట్ల ధరలను పరిశీలన చేసి నేరేడుచర్ల నుంచి మిర్యాలగూడకు 30 రూపాయలు చార్జీ మాత్రమే వసూలు చేయాలని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినందుకు గాను పురుషులపై ఇంత భారం మోపడం సమంజసం కాదని మహిళల ఉచిత ప్రయాణం వల్ల బస్సులో కూడా పురుషులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఉచిత ప్రయాణం చేసే వారు సీట్లలో కూర్చుంటే టికెట్ కొన్నవారు నిలబడి ప్రయాణం చేయాల్సి వస్తుందని అందుకొరకు లేడీస్ స్పెషల్ బస్సులు వేయాలని ఆ బస్సులోనే ఉచిత ప్రయాణం కొనసాగేలా చూడాలని ఆయన అన్నారు

కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు రాపోలు నవీన్ నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాస్ రెడ్డి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, సామాజిక కార్యకర్త యారవ సురేష్ తక్కెళ్ళ నాగార్జున రామ్ సైదులు ఏఐటీయూసీ మండలాధ్యక్షుడు ఊదర వెంకన్న బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ , ఎస్.కె నాగుల్ మీరా బత్తిని శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు



## అంగన్వాడీ సేవలపై ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్వనిరెడ్డి





**పాలకుర్తి నవభూమి ఆగస్టు 12:**జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గానికి చెందిన అంగన్వాడీ సీడీపీవోలు, సూపర్వైజర్లతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో అంగన్వాడీ కేంద్రాల పనితీరు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, చిన్నారులకు అందజేస్తున్న పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణ చర్యలు, శుభ్రత, తాగునీటి సదుపాయాలు, పిల్లల అభివృద్ధి కార్యక్రమాలపై విపులంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..ప్రతి అంగన్వాడీ కేంద్రం పరిశుభ్రంగా ఉండాలి. ఆహార నాణ్యతలో ఎలాంటి రాజీపడకూడదు. పిల్లల ఆరోగ్యం, అభివృద్ధి విషయంలో నిర్లక్ష్యం అనేది అస్సలు ఉండకూడదు అని సూచించారు. అంగన్వాడీ సిబ్బంది గర్భిణీ స్త్రీలు, పిల్లలకు సమయానికి ఆహారం అందజేయాలని, పిల్లల బరువు, ఎత్తు వంటి ఆరోగ్య రికార్డులను క్రమం తప్పకుండా నమోదు చేయాలని, తల్లిదండ్రులకు పోషకాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే గారు సూచించారు. సమావేశంలో సీడీపీవోలు, సూపర్వైజర్లు తమ ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమన్వయం చేసి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సీడీపీవోలు, సూపర్వైజర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ఆదేశాలను స్వాగతిస్తున్నా..మంత్రి దుద్దిళ్ల




**భూపాలపల్లి,ఆగస్టు 12 నవభూమి ప్రతినిధి:**గట్టు వామన్ రావు దంపతుల హత్య కేసు విచారణను సీబీఐకి అప్పగించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్వాగతించారు. ఇది న్యాయ వ్యవస్థపై ప్రతి ఒక్కరికీ నమ్మకం కలిగించిందని మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కేసులో అసలు దోషులు,వారికి సహకరించిన అప్పటి ప్రభుత్వ పెద్దలకు శిక్ష పడితేనే ఆ కుటుంబానికి న్యాయం జరుగుతుందన్నారు. మంథని లో నడిరోడ్డుపై అడ్వకేట్ వామన్ రావు దంపతులు హత్యకు గురైతే అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదని విమర్శించారు. నిష్పక్షపాతంగా విచారణ చేయకుండా అసలు దోషులను కాపాడిందన్నారు. కుమారుడు,కోడలిని కోల్పోయిన ఆ వృద్ధ తల్లిదండ్రులకు న్యాయం చేయాల్సిన అప్పటి ప్రభుత్వ పెద్దలు విచారణను తప్పుదోవ పట్టించి అసలు హంతకులను కాపాడారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసు విచారణను సీబీఐకి అప్పగించాలని ప్రజా సంఘాలు,కాంగ్రెస్ పార్టీ కోరినా పట్టించు కోలేదని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో కీలక మైన న్యాయ వ్యవస్థ పై తనకు పూర్తి విశ్వాసం ఉందన్నారు. చివరకు న్యాయమే గెలుస్తుందని అన్నారు.

వరంగల్ పాద యాత్రలో పాల్గొన్న రాములు నాయక్(దేవ్ సింగ్)

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లాఅధ్యక్షులు గుగులోత్ రాములు నాయక్ (దేవ్ సింగ్)

**జనగామ నవభూమి ప్రతినిధి:** తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాద యాత్రలో బోనంతో పాల్గొన్నట్లు జనగామ జల్లా ఉద్యమ కారుల ఫోరం అధ్యక్షులు గుగులోత్ రాములు నాయక్(దేవ్ సి%శీ%గ్)తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హన్మకొండలోని వేయిస్థంబాలగుడివద్దనుంచి ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహం వరకూ బోనాన్ని ఎత్తుకొని పాద యాత్రలో పాల్గొనడం జరిగిందనీ తెలిపారు ఈపాద యాత్రలో పాల్గొని విజయవంతంచేసిన 33జిల్లాల అధ్యక్ష,కార్యదర్శులకు, ఉద్యమ కారులను పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నా మన్నారు. ఈకార్యక్రమంలో ఏడవెళ్ళి.దండయ్య, మార్ కొండయ్య,మల్లారెడ్డి, సంఘీ వెంకన్న అంజిరావు,జి.మహేందర్, కోరుమల్లు తదితరులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
8 హైదరాబాద్ బుధవారం 13 । ఆగస్టు,2025



## మైనింగ్ స్టాఫ్ కు జరిగిన అన్యాయంపై వెంటనే జ్యుడిషియల్ ఎంక్వైరి జరగాలి

**మందమర్రి-రామకృష్ణాపూర్-నవభూమి** ఇటీవల కెకె5 గనిలో జరిగిన ప్రమాదం లో మైనింగ్ స్టాఫ్ సర్దార్,ఓవర్మన్ లను సస్పెండ్ చేయడం అన్యాయమని ఏఐటీయూసి మైనింగ్ స్టాఫ్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం ఆ గని పై మైనింగ్ స్టాఫ్ కార్మికులు జ్యుడీషియల్ ఎంక్వైరీ జరపాలని నిరసన కార్యక్రమం చేపట్టారు.అనంతరం మాట్లాడుతూ ఈ ప్రమాదం పై అధికారుల దే పూర్తి బాధ్యత వహించాలని మండిపడ్డారు. ప్రమాదంనకు గల కారణాలు ఉత్పత్తె ధ్యేయంగా రక్షణను మరిచి కాల పరిమితి చెందిన ఎస్ డిఎల్ వాడటం మూలంగా వాటికి సరి అయిన మెయింటెనెన్స్ లేక పోవటం మూలంగా ప్రమాదం జరిగిందని అన్నారు.అలాగే డిజిఎమ్ఎస్ ఇచ్చిన అనుమతులు కండీషన్లు లను అతిక్రమించి పనులు చేయించటం ,చట్టం ప్రకారం రిబ్ రాబింగ్ పనులు చేయక పోవటం మూలంగా తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని వీటికి పూర్తి బాధ్యత అధికారులు మాత్రమే వహించాలని అన్నారు.ఈ ప్రమాదానికి సర్దారు ను బాధ్యులని చేశారని ఆవేదన వ్యక్తంచేశారు.ఈ సంఘటనకు అండర్ మేనేజర్, ప్యానెల్ ఇంచార్జ్ లను కూడా ఇన్వాల్వ్ చేసి వారితో పాటు జ్యుడీషియల్ ఎంక్వైరీ చేయాలని.లేనియెడల మైనింగ్ స్టాఫ్ అంతా ఏకమై ఇన్స్పెక్టర్లను, రీజియన్ ఇన్స్పెక్టర్లను డిజిఎమ్ఎస్ లను కలుస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిపిఎ రీజియన్ ఏఐటీయూసి మైనింగ్ స్టాఫ్ కార్యదర్శి వంగరి రాజేశ్వర రావు,మందమర్రి ఏరియా మైనింగ్ స్టాఫ్ ఇంచార్జి గోపతి సత్యనారాయణ, మందమర్రి బ్రాంచి అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమా దరఖాస్తుకు నేడే ఆఖరి రోజు

### ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు

### వ్యవసాయ జిల్లా అధికారిణి అంబికా సోని



**జనగామ నవభూమి ప్రతినిధి ఆగస్టు(12)** రైతు భీమా దరఖాస్తుకు నేడే (బుధవారం) ఆఖరి రోజని ఈయొక్క అవకాశాన్ని రైతులు సద్వినియోగ పరచుకోగలరని వ్యవసాయ జిల్లా అధికారిణి అంబికా సోనీ తెలిపారు.2024-25 సంవత్స రానికి సంబంధించి,జూన్ 5 వరకు కొత్త పాస్‌బుక్‌లు పొందినరైతులు, రైతుబీమాపథకం-2025పాలసీలో చేరడానికి దరఖాస్తులను చేసుకోవాలన్నారు. మండల,గ్రామ ఏఈవోలు రైతుబీమా వివరాల నమోదు కార్యక్రమాన్ని వేగంగా చేపడతారని,ఈఅవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవా లన్నారు.

## రాబోయే భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

### ఇన్చార్జి మంత్రులు,అధికారులకు సిఎం

### వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం ఆదేశాలు జారీ

### రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**జనగామ నవభూమి ప్రతినిధిశ్రీ:** రాబోయే భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి మంత్రులు, అధికారులకు రాష్ట్ర.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. రానున్న మూడు రోజులు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులను రద్దు చేయాలని సీఎం ఆదేశించారు.హైదరాబాద్తో పాటు వరదప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలనువినియోగించు కోవాలని సూచించారు.అకస్మిక వరదలు సంభవించినపుడు ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు అవసరమైన హెలికాప్టర్స్ ఉండేలా చూసుకోవాలన్నారు.ఎన్డీఆరెఫ్ సిబ్బందితో ఎప్పటి కప్పుడుసమన్వయంచేసుకోవాలి అన్నారు. విద్యుత్కు సంబంధించి అత్యవసర సమయాల్లో ఉపయోగించుకునేందుకు వీలుగా మొబైల్ ట్రాన్స్ఫర్స్ అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్లోనీ వరదలపై హైడ్రా అప్రమత్తంగా వ్యవహరించాలని 24 గంటలు అందుబాటులో ఉండాలన్నారు.అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటుచేయాలి అన్నారు.స్కూల్స్, కాలేజీలు, ఐటీ సెక్టార్ ఉద్యోగులకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలని భారీ వర్షాల సమయంలో బయటకు రాకుండాఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సిఎం ఆదేశించారు.

## పలు బాధిత కుటుంబాలకు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ పరామర్శ

### టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్,నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్

### హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి

**పాలకుర్తి నవభూమి ఆగస్టు 12:**జనగామ జిల్లా కొడకండ్ల మండలం వివిధ గ్రామాల్లో పలు బాధిత కుటుంబాలను టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్,నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి మంగళవారం పరామర్శించారు.కొడకండ్ల మండలం రంగపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సోమారపు ఉప్పలయ్య, సోమారపు యకయ్య ఆటో డ్రైవర్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మంగళవారం పరామర్శించారు.అనంతరం కొడకండ్ల మండల కేంద్రంలో అందే రాములు, మొండ్రై గ్రామంలో బూర్గుల కొండయ్య, మైదం చెరువు తండా లో బానోత్ వాలి లను పరామర్శించి బాధిత కుటుంబాలకు ప్రగాఢడ సానుభూతి సంతాపం తెలియజేశారు.ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు దరావత్ సురేష్ నాయక్,నియోజకవర్గ కాంగ్రెస్ అద్యక్షులు దరావత్ రాజేష్ నాయక్,పార్టీ పట్టణ, మండల సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





## పొంగిపొర్లుతున్న మూసి

### బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 12:** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మండలంలో మూసి వాగులు పొంగిపొర్లుతున్నాయి కాగా మంగళవారం జూలూరు, రుద్రవెల్లి వంతలపై మూసి మూసి వాగు ఉదృతంగా పొంగి ప్రవహిస్తుంది ఈ నేపథ్యంలో ఉదయం ఐదు గంటల నుండి బ్రిడ్జి పైనుండి వరద నీరు ఉదృతంగా నిర్వహించడంతో ఇరు గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి ఈ నేపథ్యంలో తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి మూసి వాగును పరిశీలించారు ఈ సందర్భంగా వరదలో వాగు దాటకుండా పోలీసులను బంద బస్సు ఏర్పాటు ఈ నేపథ్యంలో శివారెడ్డి గూడెం దంతురు చిన్నేరు లో వరద ఉధృతికి రాకపోకలు నిలిచిపోగా. మండలంలో ఉన్న చెరువులని పూర్తిస్థాయిలో నుండి ఆలుగురు పోస్తున్నాయి.

## రోడ్డు భద్రతపై డ్రైవర్లకు శిక్షణ



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 12:-** నల్గొండ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం మిర్యాలగూడ డిఎస్పి కె.రాజశేఖర్ రాజు పరవేక్షణలో (ఆర్ఆర్ఆర్)రోడ్డు సేఫ్టీ, రూల్స్, రెస్పాన్సిబిలిటీ అనే దానిపై పట్టణంలోని లారీ అసోసియేషన్ ఆఫీస్ లో నిర్వహించగా 150 మంది డ్రైవర్స్ పాల్గొన్నారు. నల్గొండ జిల్లా పోలీస్ కళాబృందంతో అవగాహన, కళా, రూపాలతో, పాటల ద్వారా కార్యక్రమం చేపట్టారు. అదేవిధముగా, హార్ట్ స్ట్రోక్ వచ్చినప్పుడు గోల్డెన్ అవర్ లో సీపీర్ ఎలా చేయాలనే దానిపై వాలంటీర్ల సహాయంతో హార్ట్ స్పెషలిస్ట్ డాక్టర్ మహేష్ అవగహన కల్పించారు. అనంతరం డ్రైవింగ్ చేసే విధి విధానంపై డ్రైవర్స్ తో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో రూరల్ ఇన్స్పెక్టర్ పిఎన్డి.ప్రసాద్, ఒకటో, రెండో పట్టణ ఇన్స్పెక్టర్స్ మోతిరామ్, రెండవ పట్టణ సోమ నర్సయ్య, ట్రాఫిక్ ఎస్ఐ చల్లా శ్రీనివాస్, డిటీఆర్బి నల్గొండ కెఎం.రాజు, లారి అసోసియేషన్ కార్యదర్శి సురేష్ రెడ్డి, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సిబ్బందికి, కళాబృందం, సహకరించిన లారి అసోసియేషన్, డ్రైవర్స్ కు, డిఎస్పి అభినందనలు తెలిపారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను వెంటనే పూర్తి చేయాలి



**మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 12:-** మిర్యాలగూడ పట్టణంలో పెండింగ్లో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను, వాటర్ సప్లై పనులను వెంటనే పూర్తి చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో 17 మున్సిపాలిటీలలో సుమారు రూ.1,200 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ సప్లై పనులను సంవత్సర క్రితం ప్రారంభించారని ఆ పనులు నత్తనడకన సాగుతున్నాయని వెంటనే పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మిర్యాలగూడ పట్టణంలో అంతర్గత డ్రైనేజీ పనుల కోసం రోడ్లను తవ్వారని అలాగే వదిలేయడం వల్ల గుంతల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మ్యాన్ హోల్లు రోడ్లపై అడ్డంగా ఉన్నాయని దాని కారణంగా వాహనదారులు ప్రమాదాల గురవుతున్నారన్నారు. వాటర్ పైప్ లైన్ ల కోసం తవ్వి వదిలేసారని వెంటనే వాటిని పూర్తి చేయాలన్నారు. ప్రస్తుత వర్షాకాలం నడుస్తున్నందున విష జ్వరాలు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా పాగింగ్ చేయాలని సూచించారు. పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మున్సిపల్ అధికారులు వెంటనే పరిష్కరించాలన్నారు. సమావేశంలో సిపిఎం టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు, సిఐటియు జిల్లా నాయకులు గుణగంటి రామచంద్ర, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పిల్లుట్ల సైదులు, చారి, వాడపల్లి రమేష్, పాషా పాల్గొన్నారు.

## ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలు నివారించాలి

**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 12:-** ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలు నివారించాలని మిర్యాలగూడ రూరల్ సీఐ పిఎన్డి ప్రసాద్ కోరారు. మంగళవారం రాత్రి మిర్యాలగూడ మండలం కృష్ణాపురం, గూడూరు గ్రామంలో ఎస్పీ శరత్చంద్ర పవార్ ఆదేశాల మేరకు, రోడ్డు ప్రమాదాలు వాటి నివారణ చర్యలు గురించి మిషన్ ఆర్ఆర్ఆర్, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ ఏం.లక్ష్మయ్య, నల్గొండ డిటీఆర్బి కేఎం రాజు, జాగృతి కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్ హూసేన్, ఇఎంఆర్ఐ డాక్టర్ సైదులు, స్వప్న, అదేవిధంగా, డిటీఆర్బి సిబ్బంది, రూరల్ పిఎస్ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో 150 మంది కిష్టాపురం, గూడూరు గ్రామస్తులకు రోడ్డు ప్రమాదాలు వాటి నివారణ చర్యల గురించి అవగాహన కల్పించారు.



## మెడికల్ క్యాంపు నిర్వహించాలి



**రామకృష్ణాపూర్-నవభూమి:** పట్టణంలోని స్థానిక అమరవాది గ్రామంలో మెడికల్ క్యాంప్ నిర్వహించాలని ఆ వార్డు బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ జీలకర మహేష్ ఏరియా ఆస్పత్రి డివై సీఎంఓ ప్రసన్న కుమార్ కు వినతిపత్రం అందజేశారు.ఓసి ప్రభావిత ప్రాంతమైన అమరవాది, శేషపల్లిలో మెడికల్ క్యాంపు నిర్వహించాలని వినతిలో కోరారు.సీఎమ్ఓ స్పందించి అతి త్వరలోనే మెడికల్ క్యాంపు నిర్వహించి మెడికల్ చెకప్ లు చేసి మాత్రలు అందజేస్తామని తెలిపారు.

## కాంగ్రెస్ పాలన ప్రజాపాలన కాదు ఇది ముమ్మాటికి నిర్లక్ష్యపాలన



**చిన్నంబావి ఆగస్టు 12 నవభూమి:** చిన్నంబావి మండలంలోని వెల్టూరు గ్రామంలో గత పది రోజుల క్రితం ఉప ముఖ్యమంత్రి మరియు విద్యుత్ శాఖ మంత్రి అయిన మల్లు భట్టి విక్రమార్క మరియు స్థానిక శాసనసభ్యులు మంత్రి అయినా జూపల్లి కృష్ణారావు వెల్టూరు గ్రామంలో 33/11 కేవి సబ్ స్టేషన్ ఓపెనింగ్ చేసిన కరక్ట్ పది రోజులకే 33/11 కరెంటు స్తంభాలు వెల్టూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఐదు స్తంభాలు పడిపోయినాయి కాలనీవాసులకు సరైన ఇల్లు లేక కొంతమంది గుడిసెలలో నివసిస్తున్నారు పేద ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురి కావడం జరిగింది స్తంభాల పడిపోవడానికి కారకులైన కాంట్రాక్టర్ పై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు ఆ సమయంలో కరెంటు సరఫరా లేకపోవడం వల్ల ప్రాణనష్టం జరగలేదు కాంగ్రెస్ నాయకులు హడావిడిగా కాంట్రాక్టర్ పైన ఒత్తిడి పెట్టి కాజోల్లో స్తంభాలు నాటి ఆ స్తంభాలకు బెడ్డు వేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన కాంట్రాక్టర్ పైన ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అని విద్యుత్ అధికారి ఎ ఈ కి కాంట్రాక్టర్ కు ఫోన్ చేసి ఎన్ని లక్ష్యానికి పరిష్కారం చేయకపోతే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరించిన బిజెపి రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య, మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, ఎస్సీ మోచ మండల అధ్యక్షుడు కత్తి జానీ, గణేష్ రెడ్డి పల్లె మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు

## మహిళలు ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలి




**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 12:** ఆరోగ్యంగా ఉండాలంటే రోజు తగినంత పౌష్టికాహారం తీసుకోవాలని జనవిజ్ఞాన వేదిక జాతీయ సలహాదారు డాక్టర్ ముమ్వా రామారావు అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం అవంతిపురం గిరిజన గురుకుల బాలికల కళాశాలలో జనవిజ్ఞాన వేదిక, సమూహ రైటర్స్ ఫోరం ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిచయం శాస్త్రీయ దృక్పథంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ మహిళల్లో రక్త హీనత లేకుండా ఉండాలంటే రోజువారీ ఆహారంలో ఆకు కూరలు, గుడ్డు, పప్పు మొదలగు ఐరన్, ప్రోటీన్ కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతిరోజు నాలుగు నుండి ఐదు లీటర్ల వాటర్ తాగడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని అన్నారు. భారత్ బచావో జిల్లా అధ్యక్షురాలు ఉదయ మాట్లాడుతూ స్త్రీలు రాజ్యాంగంలో పొందుపరిచిన స్వేచ్ఛ సమానత్వం సమాన అవకాశాలని అంది పుచ్చుకోవాలని తద్వారా స్త్రీలు సాధికారిత సాధించవచ్చన్నారు. సమూహ రైటర్స్ ఫోరం నాయకులు కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ రాజ్యాంగంలో 51 ఏ హెచ్ ప్రకారం ప్రతి పౌరుడు శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, ప్రిన్సిపాల్ సరితరెడ్డి పాల్గొన్నారు

## విద్యార్థినిల భద్రతే షీ టీం లక్ష్యం



**మిర్యాలగూడ ఆగస్టు 12:-**విద్యార్థినిలు, మహిళల పట్ల గౌరవంగా ఉండాలని, వారి భద్రతే షీ టీం లక్ష్యమని షీ టీం ఏఎస్ఐ నందిపాటి ప్రభాకర్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన షి టీమ్ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు, ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, వాటి వినియోగంతో జీవితాలతోపాటు,ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. కుటుంబంలో ఎవరికైనా గంజాయికి బానిస అయితే వాటి పరిణామాలు ఎలా ఉంటాయో విద్యార్థులకు వివరించారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైన తల్లిదండ్రుల తర్వాత గౌరవించబడే గురువుల స్థానాన్ని, ముఖ్యంగా మహిళా గురువులను గౌరవించాలన్నారు. విద్యార్థి దశలోనే విద్యార్థులు తమ జీవిత లక్ష్యాన్ని నిర్దేశించుకుని అనుగుణంగా ప్రణాళిక బద్ధంగా, తరగతి గదిలోనే తమ భవిష్యత్తును రూపుదిద్దుకునేలా చూడాలన్నారు. విద్యతో పాటు ఇతర రంగాల్లో విద్యార్థులు తమ అభిరుచులకు అనుగుణంగా సామాజిక సేవలో పాల్గొనాలన్నారు. షీ టీం అందిస్తున్న పలు కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు చేగొండి మురళీ యాదవ్, ప్రధానోపాధ్యాయులు ధర్మా నాయక్, ఉపాధ్యాయులు కొర్ర కృష్ణకాంత్ నాయక్ , ఉపేందర్, ముంతాజ్ బేగం,తావురియా, సంతోష్, అనిత జ్యోతి, ధన లక్ష్మీ,అశ్విని, స్పందన, బేబీ రాణి, కాంతయ్య, జానయ్య లక్ష్మయ్య, స్వామి , జంగయ్య,మీనా, భవాని, సీమ, నస్రీన్, పేరయ్య పాల్గొన్నారు.

## రాచలపల్లిలో జనసురక్షా సామాజికభద్రతా పథకాలు, రీ-కెవైసీ శిబిరం





**ఊరుకొండ,మధారం,ఆగస్టు 12:-**ఊరుకొండ మండలం మధారం బ్రాంచ్ ఆధ్వర్యంలో రాచలపల్లి గ్రామంలో గ్రామస్థాయి సభలో జనసురక్షా సామాజిక భద్రతా పథకాలు మరియు రీ-కెవైసీ శిబిరం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూసిఓ బ్యాంక్ జనరల్ మేనేజర్అమిత్ శ్రీవాస్తవ్,జోనల్ మేనేజర్,ఎన్. శ్రీకాంత్,అసిస్టెంట్ జనరల్ మేనేజర్,శక్తి సింగ్,మధారం బ్రాంచ్ మేనేజర్ శ్రీ ఆర్.హరిశ్చంద్ర ప్రసాద్,ఊరుకొండ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కృష్ణయ్య,పంచాయతీ కార్యదర్శిఇందిరాపాల్గొన్నారు. గ్రామస్తులు శ్రద్ధగా,చురుకుగా ఈ శిబిరంలో పాల్గొని,వివిధ సామాజిక భద్రతా పథకాల వివరాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జనరల్ మేనేజర్, జోనల్ మేనేజర్ మరియు బ్రాంచ్ మేనేజర్ సమావేశంలో పాల్గొన్న ప్రజలకు ప్రధానమంత్రి జనసురక్షా బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన,అటల్ పెన్షన్ యోజన వంటి పథకాల ప్రాముఖ్యతను వివరించారు.గ్రామస్థులు ఈ పథకాల ద్వారా తక్కువ ప్రీమియంతో ఎక్కువ భద్రత లభిస్తుందని గుర్తించారు. అలాగే రీ-కెవైసీ ప్రక్రియలో అవసరమైన పత్రాలను సమర్పించడం ద్వారా బ్యాంక్ సేవలను నిరంతరంగా పొందవచ్చని అధికారులు సూచించారు.అధికారులు గ్రామ ప్రజల సహకారం మరియు చురుకైన భాగస్వామ్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా జనరల్ మేనేజర్అమిత్ వాస్తవ,జోనల్ మేనేజర్ ఎన్ శ్రీకాంత్,బ్యాంక్ మేనేజర్ హరిచంద్ర ప్రసాద్,మరియు తదితర సిబ్బంది మాదారం గ్రామంలో ఏటీఎం సేవలను ప్రారంభం చేయడం జరిగింది.ఇక్కడ ఏటీఎం సేవలు అందరూ వినియోగించుకోవాలని జోనల్ మేనేజర్ ప్రజలకుతెలియజేశారు.మనోజ్ కుమార్,ప్రవీణ్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## తిరంగా పతాకాన్ని గర్వంగా ఎగురవేద్దాం,దేశభక్తిని చాటుదాం


### దిరాష్ట్ర బిజెపి నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి



**ఊరుకొండ,ఆగస్టు 12,నవభూమిన్యూస్:-**స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి ఆధ్వర్యంలో హర్ గర్ తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డిపాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రధానమంత్రినరేంద్ర మోడీ దృఢమైన సంకల్పం,నిర్ణయాత్మకనాయకత్వానికి సాయుధ దళాల ధైర్య సాహసాలు,దేశ ప్రజల ఆకాంక్షలు తోడవడంతో ఆపరేషన్ సింధూర్ గొప్ప విజయం సాధించిందని నరేంద్ర మోడీ నాయకత్వంలో కొత్త సుసంపన్న,బలమైన, ఆత్మ నిర్భర్ భారత్ కు ఇది నిదర్శనం అని వారు అన్నారు.ప్రతి పౌరుడికి గర్వకారణం ఆపరేషన్ సింధు అఖండ విజయం సాధించిన తర్వాత దేశవ్యాప్తంగా ప్రజలు జాతీయ పతాకంతో దేశభక్తి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు అని వారు అన్నారు. హర్ ఘర్ తిరంగా అభియాన్ లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొంటూ పేద,ధనిక, చిన్న,పెద్ద,అనతేడా లేకుండా ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై త్రివర్ణ పథకాన్ని ఎగురవేయాలని వారు ఆకాంక్షించారు.

## లఢక్లో రెడ్క్రాస్ సేవాస్ఫూర్తిజండా

### హన్మకొండ యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్, ఇ.వి.సాత్విక




**జనగామ నవభూమి ప్రతినిధి :** హనుమకొండకు చెందిన యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్ ఇ.వి.సాత్విక లడఖ్‌లోని ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన మోటారు మార్గాలలో ఒకటైన ఖర్దుంగ్లా (ఎత్తు: 17,582 అడుగులు) వద్ద రెడ్క్రాస్ జెండాతో సేవా భావనను ప్రతిబింబించారు. సేవల్లో ప్రత్యేకతను చాటుతున్న రెడ్ క్రాస్ స్ఫూర్తి చిహ్నం జెండాగా ఆవిష్క రించారు.ఈసందర్భంగా సాత్విక మాట్లాడుతూ,పదవ తరగతి నుండి రెడ్ క్రాస్ సొసైటీ పట్ల, నాన్న చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాల పట్ల ఆకర్షితురాలిని అయ్యానని తెలిపారు.జాతీయ స్థాయిలో శిక్షణ పొంది, అనేక రక్తదాన కార్యక్రమాల్లోపాల్గొనడం జరిగిందనీ తనతో పాటు మరి కొందరిలో రెడ్ క్రాస్ పట్ల చైతన్యం కలిగించాలనే ఉద్దేశ్యంతోనే ఈ క్రమంలోసమాజసేవజీవనలక్ష్యం అని తెలిపారు.సమాజ సేవ పట్ల చూపుతున్న అంకితభావం,ధైర్యం, త్యాగం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకంఈవిజయంతోతెలంగాణ రాష్ట్రయువతకు యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్ ఇ.వి.సాత్వికను ఒక ఆదర్శంగా నిలిచారని పలువురు కొనియాడుతున్నారు